# GOVERNMENT DEGREE COLLEGE

**CHINTAPALLI, ALLURI SITARAMARAJU DIST - 531111**

**Dr.M.Vijaya Bharathi** NIS, M.P.Ed, SLET, Ph.D
**Principal**
**Ph: 9666739207**

**Email Id:** gdc.chintapalli@gmail.com
**Website: gdcchintapalli.ac.in**

## Stay Alert During Heavy Rains






Control Room Number : **7780292811,**

Control Room Number : **9440812511,**

Govt.Degree College, Chintapalli Principal **Dr.M.Vijaya Bharathi,** held a meeting with staff and directed them to stay on high alert in view of the Cyclone **'Montha'** impact.

- Alert people in all villages through mike announcements.
- Ensure no loss of life, property, or crops.
- Keep electricity, water supply, sanitation, and medical teams on standby.
- Close unsafe buildings and ensure student safety.
- District, division, and mandal-level control rooms activated.
- Tourist spots will remain closed till October 31.




**GOVERNMENT DEGREE COLLEGE - NSS TEAM**

For any emergency, citizens can contact the Control Room: **7780292811, 9440812511.**



PEN POWER 24 NEWS
PEN POWER
ENGLISH MORNING DAILY
పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
PEN POWER DIGITAL
पेन पवर
दैनिक समाचार पत्र
प्रश्न करना हमारा अधिकार है

# మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి.

చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 27:- తుపాను కారణంగా భారీ వర్షాలు, గాలులు ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం నేపథ్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతీ కీలక ఆదేశాలు జారీ చేశారు.కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. అలాగే పర్మిషన్ లేకుండా కళాశాల హాస్టల్ విడిచి బయటికి వెళ్ళకూడదని కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఏదైనా ప్రమాదకర విపత్తు జరిగిన ఎడల సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉండాలని ఎన్ఎస్ఎస్ టీం సూచన.అలాగే మీ గ్రామాల్లో మీ తల్లిదండ్రులకు కూడా అప్రమత్తంగాఉండాలని తల్లిదండ్రులకు, గ్రామస్తులకు తెలియజేయాలని సూచన.ప్రజలను గ్రామస్థాయిలోఅప్రమత్తంచేయాలి విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, వైద్య శాఖలు నిత్యంఅందుబాటులో ఉండాలి.ప్రమాదకర భవనాల్లో ఎవరూ ఉండరాదు.రైతుల పంటలు రక్షణకుముందస్తుచర్యలుతీసుకోవాలి.అదేవిధంగా పర్యాటక ప్రాంతాల్లో అక్టోబర్ 31 వరకు ప్రవేశం నిలిపివేశారు.ప్రజలు ఏవైనా అత్యవసర సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నంబర్ 7780292811, పాడేరు సమాచారం కొరకు 9440812511 కు సంప్రదించవచ్చు.

**Stay Alert During Heavy Rains**



Control Room Number : **7780292811,**

Control Room Number : **9440812511,**

Govt.Degree College, Chintapalli Principal **Dr.M.Vijaya Bharathi,** held a meeting with staff and directed them to stay on high alert in view of the Cyclone **'Montha'** impact.

- Alert people in all villages through mike announcements.
- Ensure no loss of life, property, or crops.
- Keep electricity, water supply, sanitation, and medical teams on standby.
- Close unsafe buildings and ensure student safety.
- District, division, and mandal-level control rooms activated.
- Tourist spots will remain closed till October 31.



GOVERNMENT DEGREE COLLEGE - NSS TEAM

For any emergency, citizens can contact the Control Room: 7780292811, 9440812511.

REG NO:AP/2025/0331

# ప్రజాగర్జన

తెలుగు డైలి దిన ప

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి 01 | సంచిక 97 | బుధవారం

## రాష్ట్ర గ్రాప్లింగ్
## చాంపియన్షిప్‌లో చిం

జీవన్ కుమార్ ప్రథమ స్థానం – క్రీడా



అల్లూరి జిల్లా, చింతపల్లి ప్రజాగర్జన ప్రతినిధి సెప్టెం
:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రాప్లింగ్
చాంపియన్షిప్–2025లో చింతపల్లి యు
జర్సింగి జీవన్ కుమార్ రాష్ట్రస్థాయి విజేతగ
ప్రతిభ చాటాడు. శ్రీ సత్యసాయి జిల్లా హింద
మహాత్మా గాంధీ పాఠశాల ప్రాంగణంలో సె
27, 28 తేదీలలో జరిగిన ఈ పోటీలలో జ
విభాగం 66 కేజీల కేటగిరీలో రాష్ట్రస్థాయ
అందరి ప్రశంసలు అందుకున్నాడు. జీవన్
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్స
చదువుతున్నారు. పోటీ ముగిసిన అనంతర
చేతుల మీదుగా విజేతగా నిలిచిన ఆయనక
అందజేశారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ
జీవన్ కుమార్‌కి పాఠశాల అధ్యాపకులు, స
శుభాకాంక్షలు తెలిపారు. జీవన్ కుమార్
చింతపల్లి పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా


# సాక్షి


## బోరు ఏర్పాటు పనులు ప్రారంభం



డిగ్రీ కళాశాలలో బోరు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ అనూషదేవి

చింతపల్లి: స్థానిక డిగ్రీ కళాశాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు ఎంపీపీ కోరాబు అనూషదేవి తెలిపారు. కళాశాలలో మండల పరిషత్ నిధులు రూ.2లక్షలతో చేపట్టిన బోరు ఏర్పాటు పనులను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంత కాలంగా డిగ్రీ కళాశాల బాలికల వసతి గృహంలో మంచినీటి సమస్య వేధిస్తోందని,ఈ సమస్యను తన దృష్టి రావడంతో మండల పరిషత్ నిధులు కేటాయించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగలక్ష్మి,కో ఆప్షన్ సభ్యుడు నాజర్‌వల్లి,వార్డెన్ వినాయకరావు,లైబ్రేరియన్ జగత్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.

REG NO:AP/2025/0331

# ప్రజా గర్జన

తెలుగు డైలి దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి 01 | సంచిక 104 | బుధవారం | 08/10/2025 | వెల/2:00

## హెచ్‌పీ సిఎల్ ఉపకార వేతనాలు విద్యార్థులకు వరం

### చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు అవకాశం

### కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. విజయభారతి



**అల్లూరి జిల్లా, చింతపల్లి ప్రజా గర్జన ప్రతినిధి అక్టోబర్ 07 :-** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీ సిఎల్) శుభవార్తను అందించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రధమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. విజయభారతి తెలిపారు. ఈ ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల చివరి తేదీ అక్టోబర్ 10గా నిర్ణయించినట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపకార వేతనం రూ.5,000 నుంచి రూ.9,000 వరకు ఉండనున్నట్లు సమాచారం. దరఖాస్తు విధానం, అర్హతల వివరాలకు కళాశాల రసాయనశాస్త్ర విభాగం అధ్యాపకుడు ఐ. రవీంద్రనాయక్, రాజకీయశాస్త్ర విభాగం అధ్యాపకుడు జి. జగదీశ్ బాబు లను సంప్రదించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9490364177 నంబర్‌లో సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు.

ABN ఆంధ్రజ్యోతి

# డిగ్రీ విద్యార్థులు 11 తేదీలోగా రిపోర్టు చేయాలి

చింతపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 11న రిపోర్టు చేయాలని స్థానిక ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయ భారతి అన్నారు. వెబ్ ఆప్షన్‌పూర్తయిన వారికి ఈ నెల 10న ఆన్‌లైన్‌లో సీట్లు కేటాయించనున్నట్టు చెప్పారు. విద్యార్థులు 11న కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికేట్స్‌లో హాజరుకావాలన్నారు. కళాశాలలో రిపోర్టు చేయని విద్యార్థుల సీట్లు రద్దవుతాయన్నారు.

08/10/2025 | ALLURI SEETHARAMARAJU(ALLURI SEETHARAMARAJU DISTRICT) |
Page : 6
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి



## బాలికల వసతి గృహంలో బోరు నిర్మాణం

చింతపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక డిగ్రీ బాలికల పోస్టు మెట్రిక్ వసతి గృహంలో రూ.2 లక్షల మండల పరిషత్ నిధులతో బోర్‌వెల్ నిర్మిస్తున్నట్టు స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. మంగళవారం వసతి గృహ ఆవరణలో బోరు నిర్మాణానికి ఎంపీపీ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బాలికల వసతి గృహంలో విద్యార్థినులు రన్నింగ్ వాటర్ సమస్యతో బాధపడుతున్నారన్నారు. వారి అభ్యర్థన మేరకు తాగునీటి సమస్యకు పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. అనంతరం విద్యార్థినులు, హెచ్‌డబ్ల్యూవోలు ఎంపీపీకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లంబసింగి హెచ్‌డబ్ల్యూవో పసుపులేటి వినాయకరావు, స్థానిక హెచ్‌డబ్ల్యూవో కె.పద్మావతి, ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి పాల్గొన్నారు.

08/10/2025 | ALLURI SEETHARAMARAJU(ALLURI SEETHARAMARAJU DISTRICT) | Page : 6
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net
7

## డిగ్రీ విద్యార్థులకు ఉపకారవేతనాలు

చింతపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు హెచ్‌పీసీఎల్ అందిస్తున్న ఉపకారవేతనాలకు దరఖాస్తు గడువు ఈనెల 10తో ముగియనుందని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 94903 64177 నంబరులో సంప్రదించాలని పేర్కొన్నారు.

Date : 08/10/2025 EditionName : ANDHRA PRADESH ( ALLURI SEETARAMARAJU ) PageNo : 03

**విజయనగరం**

**సిరిమానోత్సవంలో తొక్కిసలాట**

(వాస్తవ నయనమ్): విజయనగరంలోని పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద జరుగుతున్న సిరిమానోత్సవంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. సిరిమాను ఉత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా రావడంతో.. ఆ సమయంలో అర్బీవీ దాట్ల కీర్తి కారులో వచ్చింది. దీంతో భక్తుల మధ్య తోపులాట జరిగి.. తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఒక మహిళకు తీవ్రగాయాలు కావడంతో హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలించారు. భక్తుల రద్దీ మధ్యలోకి కారుతో వచ్చిన అర్బీవీ కీర్తిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

RNI No. : APTEL/2017/74246

# వాస్తవ నయనమ్

తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

వాస్తవ నయనమ్ తెలుగు దినపత్రికలో పని చేయుటకు కశింకోట, యలమంచిలి, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, పరవాడ, చోడవరం, మాడుగుల, రావికమతం, నర్సీపట్నం, ఎస్.రాయవరం, నక్కపల్లి, గాజువాక, పెందుర్తి, ఎస్.కోట, అరకు, పాడేరు, డుమ్బ్రిగూడ, సీలేరు, రంపచోడవరం, జి.కె.వీధి, కృష్ణదేవరాయపేట, భీమిలి, గొలుగొండ, రోలుగుంట, చీడికాడ, హుకుంపేట, పెదగంట్యాడ, అనంతగిరి, పద్మనాభం, అనంతపురం, ములగాడ, ఆనందపురం, సబ్బవరం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మండలాల వారీగా విలేకరులు కావలెను

సంప్రదించండి

7207578111



విశాఖపట్నం సంపుటి : 8 సంచిక 190 ఎడిటర్ : తిమ్మాపాత్రుని రమేష్ బుధవారం 8-10-2025 పేజీలు :8 వెల :2.00


# విద్యార్థుల విద్యాభవిష్యత్తుకి హెచ్‌పీ సిఎల్ చేయూత

## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు

## రూ.5,000 9,000 ఉపకార వేతనాలు

## కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. విజయభారతి



అల్లూరి జిల్లా, చింతపల్లి **(వా స్తవ నయనమ్):** అక్టోబర్ 07 :- చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీ సి ఎల్) శుభవార్తను అందించింది. 2025%-%26 విద్యా సంవత్సరానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. విజయభారతి తెలిపారు. ఈ ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల చివరి తేదీ అక్టోబర్ 10గా నిర్ణయించినట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపకార వేతనం రూ.5,000 నుంచి రూ.9,000 వరకు ఉండనున్నట్లు సమాచారం. దరఖాస్తు విధానం, అర్హతల వివరాలకు కళాశాల రసాయనశాస్త్ర విభాగం అధ్యాపకుడు ఐ. రవీంద్రనాయక్, రాజకీయశాస్త్ర విభాగం అధ్యాపకుడు జి. జగదీశ్ బాబు లను సంప్రదించవచ్చని తెలిపారు. మరిన్ని ~ వివరాలకు 9490364177 నంబర్‌లో సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు.



epaper.eenadu.net

## రూ.2 లక్షలతో బోరు ఏర్పాటు



బోరు పనుల ప్రారంభంలో ఎంపీపీ అనూషాదేవి తదితరులు

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ కోరాబు అనూషాదేవి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రూ. 2 లక్షల మండల పరిషత్ నిధులతో బోరు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యురాలు నాగలక్ష్మి, వార్డెన్ వినాయకరావు, గ్రంథాలయాధికారి జగత్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.

Date : 08/10/2025 EditionName : ANDHRA PRADESH( ALLURI SEETARAMARAJU ) PageNo : 02

వార్త

08 Oct 2025 - Page 12

## హెచ్‌పిసిఎల్ స్కాలర్షిప్‌కు 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

### - చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి



**చింతపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 202526 విద్యా సంవత్సరం లో ప్రథమ ద్వితీయ తృతీయ సంస్థ విద్యార్థులు హెచ్పీసీఎల్(హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) అందించి ఉపకార వేతనాలను పొందడానికి అప్లికేషన్లను ఈ నెల 10వ తేదీలోగా సమర్పించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. మంగళవారం హామీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అందించే ఉపకార వేతనాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కాలర్షిప్ కొరకు దరఖాస్తులను ఈ నెల 10వ తేదీలోగా కళాశాలలోని కెమిస్ట్రీ అధ్యాపకులైన ఐ రవీంద్ర నాయక్, రాజనీతి శాస్త్రంప్రదించవలసినదిగా జి. జగదీష్ బాబు లను సంప్రదించవలసినదిగా ఆమె తెలిపారు. పూర్తి వివరాలకై 9490364177 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని అన్నారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ అందించే ఉపకార వేతనాలు 5000 రూపాయల నుండి 9వేల రూపాయలకు ఉంటుందన్నారు. ఈ చక్కని అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

AP/2025/0331

ప్రజా గర్జన

తెలుగు దిన పత్రిక

PRAJAGARJANA DAILY PAPER

సంపుటి : 01 సంచిక : 104 గురువారం 09 అక్టోబర్ 2025 వెల : 02

# ఒక దేశం - ఒకే పన్ను విధానం వైపు చింతపల్లి విద్యార్థుల అడుగులు

**-జీఎస్టీ 2.0 మార్పులపై ప్రిన్సిపాల్, అధ్యాపకుల మార్గదర్శకత్వంలో అవగాహన సదస్సు**

**-కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి**










అల్లూరి జిల్లా, చింతపల్లి ప్రజా గర్జన ప్రతినిధి అక్టోబరు 08

ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి లో జీఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి సూచన మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 అమలుతో కొంతమంది నిత్యావసర వస్తువులపై పన్ను శ్లాబులు తగ్గిన కారణంగా వినియోగదారులకు సరసమైన ధరలకు ఆ వస్తువులు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. వాణిజ్య విభాగం అధ్యాపకులు వి. ఈశ్వర్ మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 సంస్కరణలు సెప్టెంబరు 22, 2025 నుంచి అమల్లోకి వచ్చాయని, ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యం పన్ను వ్యవస్థను సరళీకృతం చేసి సామాన్య ప్రజలు, వ్యాపారులపై భారం తగ్గించడమేనని చెప్పారు. నాలుగు పన్ను శ్లాబులను రెండు ప్రధాన శ్లాబులుగా మిళితం చేయడం వల్ల కొనుగోలు పరిమాణం పెరిగి ఆర్థిక చక్రం వేగవంతమైందని వివరించారు. తరువాత విద్యార్థులు ఒక దేశం %-% ఒకే పన్ను విధానం, సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ వంటి నినాదాలతో చింతపల్లి సంతలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మార్కెట్లో జీఎస్టీ వర్తించే వస్తువులు, వర్తించని వస్తువులపై ప్రజలకు ప్రత్యక్ష ఉదాహరణలతో సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ పాత్రుడు, వాణిజ్య విభాగ అధ్యాపకులు కె. రవీంద్రబాబు, పి. రామరాజు పాల్గొన్నారు.

వార్త
09 Oct 2025 - Page 12




## చింతపల్లి: ఈనెల 11న కళాశాలలో రిపోర్ట్ చేయాలి

చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు గాను సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 11వ తేదీన కళాశాలలో రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.విజయ భారతి తెలిపారు. వెబ్ ఆప్షన్ పూర్తయిన వారికి ఈనెల 10వ తేదీన ఆన్‌లైన్‌లో సీట్లు కేటాయించడం జరుగుతుందని వెల్లడించారు. విద్యార్థులు 11న కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలన్నారు.కళాశాలలో రిపోర్ట్ చేయని విద్యార్థుల సీట్లు రద్దవుతాయని స్పష్టం చేశారు.

06:33 am,9th Oct 2025


E COLLEGE
TARAMARAJU DIST
E SCHEME (NSS)
UNIT - IV
CARTON
LONDON


E COLLEGE
E SCHEME (NSS)
UNIT - IV


E COLLEGE
E SCHEME (NSS)
UNIT - IV


E COLLEGE
E SCHEME (NSS)
UNIT - IV

సాక్షి

# జీఎస్టీపై అవగాహన అవసరం



జి.మాడుగులలో అధికారులు, విద్యార్థుల మానవహారం



పాడేరు కళాశాలలో జీఎస్టీపై రూపొందించిన కరపత్రాలను ప్రదర్శిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, సిబ్బంది




చింతపల్లిలో ర్యాలీలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ విజయ భారతి, విద్యార్థులు

అరకులోయటౌన్/పెదబయలు/పాడేరు రూరల్/జి.మాడుగుల/చింతపల్లి: నూతన జీఎస్టీ విధానంగా జిల్లా వ్యాప్తంగా అధికారులు సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు మాట్లాడుతూ జీఎస్టీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందులో భాగంగా అరకులోయలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వమించి, విజేతలకు బహుమతులు అందజేశారు. పెదబయలు మండల కేంద్రంలో జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నూతన జీఎస్టీ ధరలకు సరకులు విక్రయించాలన్నారు. నాయకులు స్వామి, త్రినాథరావు, అబ్దుల్లా, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ వి.నూకరాజు విద్యార్థులకు నూతన జీఎస్టీ విధానంగా అవగాహన కల్పించి, కరపత్రాలను ఆవిష్కరించారు. జి.మాడుగులలో జరిగిన కార్యక్రమంలో జీఎస్టీ అధికారి జమ్మూ ధర్మాపాల్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేణు, కళాశాల ప్రిన్సిపాల్ తదతరులు పాల్గొన్నారు. చింతపల్లిలోని స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ లకే శ్రీనివాసుపాత్రుడు, అధ్యాపకులు రవీంద్రబాబు, రామరాజు, కెజియారాణి, సంతోషి, లీలాపావని, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతర వార్తా ప్రవాహం
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

epaper.janasamudram.com
09 Oct 2025 - Page 7 www.janasamudram.com WhatsApp @ +91 94941 84136

సంతోష్, కారం సుందరయ్య, పంకు సత్తిబాబు, పొందాలని సిపిఎం చేసిన ప్రయత్నం బెరిసి

# సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ . GST.2.0 పై అవగాహన కార్యక్రమము.

జనసముద్రంన్యూస్ అక్టోబర్ తేది 8

అల్లూరిజిల్లా,చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి లో జీఎస్టీ 2.0 సంస్కరణలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతీ సూచన మేరకు జీఎస్టీ 2.0 కార్యక్రమాన్ని కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి మాట్లాడుతూ GST 2.0 పై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జీఎస్టీ 2.0 వలన కొన్ని వస్తువుల శ్లాబ్ రేట్లు తగ్గించడం వల్ల వినియోగదారులకు సరైన ధరకు నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉన్నాయని అవగాహన కల్పించారు.

మరియు ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ అధ్యాపకులు వి. ఈశ్వర్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలు సెప్టెంబర్ 22 .2025 .నుండి




అమలులోకి వచ్చాయి ఈ నూతన సంస్కరణల లక్ష్యం పన్నుల వ్యవస్థను సరళీకృతం చేసి సామాన్య ప్రజలు, వ్యాపారులకు మేలు చేయడమనీ ఈ జీఎస్టీని నాలుగు పన్ను స్లాబులను రెండు ప్రాథమిక శ్లాబ్ లకు కుదించడం వీటిలో కీలకమైన మార్పు వచ్చిందని నూతన జీఎస్టీ సంస్కరణలతో ప్రజల పన్నుల భారం తగ్గి కొనుగోలు పెరిగింది అని తెలియజేశారు. అనంతరం నూతనంగా

ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 పై చింతపల్లి సంత( మార్కెట్లో) లో జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ 2.0 పై ఒక దేశం ఒకే పన్ను విధానము, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే నినాదాలతో అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు మార్కెట్లో వచ్చిన ఎలాంటి వస్తువులకు జీఎస్టీ ఉంటుంది ఎలాంటి వస్తువులకు జీఎస్టీ ఉండదు అని ఈ జీఎస్టీ పైన అవగాహన తెలియపరుస్తూ షాపులో ఉన్న

వస్తువులను దానిపైన అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ పాత్రుడు , కామర్స్ అధ్యాపకులు కె .రవీంద్రబాబు , పి.రామరాజు

ABN ఆంధ్రజ్యోతి




# ఆవిష్కరణల వల్ల సృజనాత్మకత మెరుగు

## ఏయూ ఆచార్యుడు డాక్టర్ కె.కనకకుమార్ చాంద్

చింతపల్లి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): నేటి యువత పరివర్తన ఆవిష్కరణలపై చైతన్యవంతులు కావాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ కె.కనక కుమార్‌చాంద్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయరాణి అధ్యక్షతన పరివర్తన ఆవిష్కరణపై రెండోవ జాతీయ సెమినార్ సోమవారం నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ యువత నూతన ఆవిష్కరణలపై సృజనాత్మకంగా ముందుకు సాగాలని సూచించారు. టెక్నాలజీ, సైన్సులో విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. నూతన ఆవిష్కరణల ద్వారా యువతలో సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. ఉన్నత స్థానాలను పెట్టుకుని ఆ దిశగా ముందుకు సాగాలని సూచించారు.


14/10/2025 | ALLURI SEETHARAMARAJU(ALLURI SEETHARAMARAJU DISTRICT) | Page : 6
Source : https://epaper.andhrajyothy.com

## ఏపీ పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

(వాస్తవ నయనమ్): తిరుపతి పరకామణి కేసు విచారణలో ఏపీ పోలీసుల పనితీరుపై హైకోర్టు తీవ్ర అగ్రహం వ్యక్తం చేసింది. రికార్డులు సీజ్ చేయాలన్న సెప్టెంబర్ 19 ఉత్తర్వులను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించింది. పోలీసు శాఖ నిద్రపోతోందని, అసలు వ్యవస్థ పనిచేసేది ఇలాగేనా అని ఆక్షేపించింది. ఐజీ పోస్టు లేదనే కారణంతో ఆదేశాలు అమలు చేయరాదని నిలదీసింది. తప్పు చేసిన వారికి సహకరించి ఆధారాలు తారుమారు చేసేందుకు వీలు కల్పించారని వ్యాఖ్యానించింది. రికార్డులు సీజ్ చేసి హైకోర్టు ముందు ఉంచాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేస్తూ, కేసు విచారణను అక్టోబర్ 17కు వాయిదా వేసింది.

RNI No. : APTEL/2017/74246

# వాస్తవ నయనమ్

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

వాస్తవ నయనమ్ తెలుగు దినపత్రికలో పని చేయుటకు కశింకోట, యలమంచిలి, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, పరవాడ, చోడవరం, మాడుగుల, రావికమతం, నర్సీపట్నం, ఎస్.రాయవరం, నక్కపల్లి, గాజువాక, పెందుర్తి, ఎస్.కోట, అరకు, పాడేరు, డుంబ్రిగూడ, సీలేరు, రంపచోడవరం, జి.కె.వీధి, కృష్ణదేవరాయపేట, భీమిలి, గొలుగొండ, రోలుగుంట, చీడికాడ, హుకుంపేట, పెదగంట్యాడ, అనంతగిరి, పద్మనాభం, అనంతపురం, ములగాడ, ఆనందపురం, పద్మవరం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మండలాల వారీగా విలేకరులు కావలెను

సంప్రదించండి

7207578111

విశాఖపట్నం సంపుటి : 8 సంచిక 186 ఎడిటర్ : తిమ్మాపాత్రుని రమేష్ మంగళవారం14-10-2025 పేజీలు :8 వెల :2.00

# చింతపల్లి డిగ్రీ కళాశాల జాతీయ వేదికగా మారింది

## రెండవ జాతీయ సెమినార్‌లో చాంద్ బ్రదర్స్ పాల్గొనడం విశేషం

## పరిశోధకుల పత్రాలు చర్చనీయాంశం

## కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి





అల్లూరి జిల్లా, చింతపల్లి వాస్తవ నయనమ్ అక్టోబర్ 13 :- చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ జాతీయ సెమినార్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా చాంద్ బ్రదర్స్ ప్రొఫెసర్ కె. కనక కుమార చాంద్, నోట్ స్పీకర్ కె.వి.కె. చాంద్ (ఆంధ్ర విశ్వవిద్యాలయం రిసోర్స్ పర్సన్) హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి అధ్యక్షత వహించారు. ఈ సెమినార్‌లో "ట్రాన్స్ఫార్మింగ్ ఇన్నోవేషన్స్ ఛాలెంజెస్" అనే అంశంపై ప్రధాన వక్తలు విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు సమర్పించిన పత్రాలపై చర్చలు జరిగాయి. ప్రిన్సిపల్ ఎం. విజయభారతి మాట్లాడుతూ, రాబోయే తరానికి భారతదేశంలో కొత్త ఆవిష్కరణలు, సంస్కరణలను ఏ విధంగా రూపుదిద్దుకోవాలో ఈ సెమినార్‌లో విశదీకరించామని తెలిపారు. రేపటికి కూడా పలు పరిశోధన పత్రాల సమర్పణ, అధ్యాపకుల ప్రసంగాలు కొనసాగనున్నాయని ప్రిన్సిపాల్ ప్రకటించారు. స్థానిక విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగాపాల్గొన్నారు.

దీపావళి సామాగ్రి తయారీకి అమ్మకానికి అనుమతులు తప్పనిసరి

తాళ్లపూడి ,అక్టోబర్ 8 ,(వాస్తవ నయనమ్): ప్రతినిధి దీపావళి సామాగ్రి అమ్మాలన్న తయారు చేయాలన్న ముందు అనుమతులు తప్పనిసరి ఎటువంటి అనుమతులు లేకుండా దీపావళి సామాగ్రి అమ్మడానికి గానీ మరి ఇతర కారణము వలన గాని నిల్వ చేసినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరముగా కఠిన చర్యలు తీసుకోబడునని తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ తెలిపారు. మండలంలోని ప్రజలు ఎవరైనా సరే వారి చుట్టుపక్కల ప్రదేశాలలో దీపావళి సామాగ్రి ఉన్నట్లయితే వాటి యొక్క వివరములు పోలీస్ శాఖకు తెలియపరచవచ్చునని ఈ సందర్భంగాతెలియచేశారు

RNI No. : APTEL/2017/74246

# వాస్తవ నయనమ్

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

వాస్తవ నయనమ్ తెలుగు దినపత్రికలో పని చేయుటకు కశింకోట, యలమంచిలి, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, పరవాడ, చోడవరం, మాడుగుల, రావికమతం, నర్సీపట్నం, ఎస్.రాయవరం, నక్కపల్లి, గాజువాక, పెందుర్తి, ఎస్.కోట, అరకు, పాడేరు, డుంబ్రిగూడ, సీలేరు, రంపచోడవరం, జి.కె.వీధి, కృష్ణదేవరాయపేట, భీమిలి, గొలుగొండ, రోలుగుంట, చీడికాడ, హుకుంపేట, పెదగంట్యాడ, అనంతగిరి, పద్మనాభం, అనంతపురం, ములగాడ, ఆనందపురం, సబ్బవరం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మండలాల వారీగా విలేకరులు కావలెను

సంప్రదించండి

7207578111

విశాఖపట్నం సంపుటి : 8 సంచిక 191 ఎడిటర్ : తిమ్మాపాత్రుని రమేష్ గురువారం 9-10-2025 పేజీలు :8 వెల :2.00

# జీఎస్టీ 2.0 పై చింతపల్లిలో అవగాహన కార్యక్రమం

## పన్ను సంస్కరణలతో వినియోగదారులకు లాభం

## వాణిజ్యవిభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీతో ప్రజల్లోఅవగాహన

## కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి








**(వా స్తవ నయనమ్):** అల్లూరి జిల్లా, చింతపల్లి వాస్తవ నయనమ్ అక్టోబరు 08 :– ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి లో జీఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి సూచన మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 అమలుతో కొంతమంది నిత్యావసర వస్తువులపై పన్ను శ్లాబులు తగ్గిన




కారణంగా వినియోగదారులకు సరసమైన ధరలకు ఆ వస్తువులు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. వాణిజ్య విభాగం అధ్యాపకులు వి. ఈశ్వర్ మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 సంస్కరణలు సెప్టెంబరు 22, 2025 నుంచి అమల్లోకి వచ్చాయని, ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యం పన్ను వ్యవస్థను సరళీకృతం చేసి సామాన్య ప్రజలు, వ్యాపారులపై భారం తగ్గించడమేనని చెప్పారు. నాలుగు పన్ను శ్లాబులను రెండు ప్రధాన శ్లాబులుగా మిళితం చేయడం వల్ల కొనుగోలు పరిమాణం పెరిగి ఆర్థిక చక్రం వేగవంతమైందని వివరించారు. తరువాత విద్యార్థులు ఒక దేశం ఒకే పన్ను విధానం, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వంటి నినాదాలతో చింతపల్లి సంతలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మార్కెట్లో జీఎస్టీ వర్తించే వస్తువులు, వర్తించని వస్తువులపై ప్రజలకు ప్రత్యక్ష ఉదాహరణలతో సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ పాత్రుడు, వాణిజ్య విభాగ అధ్యాపకులు కె. రవీంద్రబాబు, పి. రామరాజుపాల్గొన్నారు.

విలేకరులు కావలెను
యువ గళం దినపత్రిక నందు పని చేయుటకు విలేకరులు కావలెను.
9493520436

Reg No: AP/2025/0910
# యువ గళం
తెలుగు డైలి దిన పత్రిక



సంపుటి : 01 సంచిక : 30 బుధవారం 15 - 10 - 2025 వెల/2 : రూ.

# చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రెండవ జాతీయ సెమినార్ ముగింపు వేడుక

**చింతపల్లి యువ గళం ప్రతినిధి అక్టోబర్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "దేశాన్ని పరివర్తన చేయడం ఆవిష్కరణలు, సవాళ్లు, అవకాశాలు" అనే అంశంపై రెండవ జాతీయ సెమినార్ ఘనంగా ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ భారతి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సెమినార్‌లో ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ కె. కనక కుమార్ చాంద్ మరియు కె.వి.కె. చాంద్ ప్రధాన వక్తలుగా పాల్గొని పరిశోధకుల సమర్పించిన పత్రాలను పరిశీలించారు. భారతదేశ అభివృద్ధికి అవసరమైన పరిజ్ఞానం, సాంకేతిక సంస్కరణలు, ఆవిష్కరణాత్మక ఆలోచనలపై ప్రత్యేకంగా ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో పోస్టర్ ప్రెజెంటేషన్లు ఆకట్టుకున్నాయి. పీఎం ఉష కోఆర్డినేటర్ వి. రమణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస పాత్రుడు, కళాశాల అధ్యాపకులు, వివిధ విద్యాసంస్థల ప్రొఫెసర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. సెమినార్ విజయవంతంగా ముగిసిన సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ విజయ భారతి పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.





విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో వేగంగా దూసుకుపోతున్న ప్రజా గర్జన దినపత్రికలో మండల స్థాయి రిపోర్టర్లు,జిల్లా స్థాయి రిపోర్టర్లు కావలెను
9392295714

www.prajagarjanadailypaper.com
RNI REG NO : AP/2025/0331
ప్రజా గర్జన
తెలుగు దిన పత్రిక
PRAJAGARJANA DAILY PAPER
ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి 01 | సంచిక 121 | 14-10-2025 | మంగళవారం | వెల : 2:00

# చింతపల్లి డిగ్రీ కళాశాలలో రెండవ జాతీయ సెమినార్ ఘనంగా ప్రారంభం

## "ట్రాన్స్ఫార్మింగ్ ఇన్నోవేషన్స్ ఛాలెంజెస్" అంశంపై చాంద్ బ్రదర్స్ కీలక ప్రసంగం - పరిశోధకుల పత్రాలపై చర్చలు

### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి





**అల్లూరి జిల్లా, చింతపల్లి ప్రజా గర్జన ప్రతినిధి అక్టోబర్ 13 :** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ జాతీయ సెమినార్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా చాంద్ బ్రదర్స్ ప్రొఫెసర్ కె. కనక కుమార చాంద్, నోట్ స్పీకర్ కె.వి.కె. చాంద్ (ఆంధ్ర విశ్వవిద్యాలయం రిసోర్స్ పర్సన్) హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి అధ్యక్షత వహించారు. ఈ సెమినార్‌లో "ట్రాన్స్ఫర్మింగ్ ఇన్నోవేషన్స్ ఛాలెంజెస్" అనే అంశంపై ప్రధాన వక్తలు విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు సమర్పించిన పత్రాలపై చర్చలు జరిగాయి. ప్రిన్సిపల్ ఎం. విజయభారతి మాట్లాడుతూ, రాబోయే తరానికి భారతదేశంలో కొత్త ఆవిష్కరణలు, సంస్కరణలను ఏ విధంగా రూపుదిద్దుకోవాలో ఈ సెమినార్‌లో విశదీకరించామని తెలిపారు. రేపటికి కూడా పలు పరిశోధన పత్రాల సమర్పణ, అధ్యాపకుల ప్రసంగాలు కొనసాగనున్నాయని ప్రిన్సిపాల్ ప్రకటించారు. స్థానిక విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

RNI. APTEL/2018/76797, APTEL/2019/15838
తెలుగుదిన/మాసపత్రిక
RTI EXPRESS ఎక్స్ ప్రెస్
14 Oct 2025 - {Wanted Reporters:7668886666}

# ఘనంగా రెండవ జాతీయ సెమినార్ ప్రారంభం.



అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ అక్టోబర్ 13 :- సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి లో రెండవ జాతీయ సెమినార్ ఘనంగా ప్రారంభించడం జరిగింది ఈ సెమినార్ కు ముఖ్య అతిథులుగా .ప్రొఫెసర్ కె. కనక కుమార్ చాంద్ కీ నోట్ స్పీకర్ మరియు ప్రొఫెసర్ కె.వి.కె. చాంద్ రిసోర్స్ పర్సన్ ఆంధ్ర యూనివర్సిటీ నుండి హాజరైనారు ఈ జాతీయ సెమినార్ కు డాక్టర్ ఎం విజయ భారతి అధ్యక్షత వహించారు ట్రాన్స్ఫార్మింగ్ ఇన్నోవేషన్స్ ఛాలెంజర్ అనే అంశంపై ప్రధాన వక్తలు ప్రసంగించారు మరియు కళాశాల పరిశోధన పత్రాలను వివరించారు ఈ రెండవ జాతీయ సెమినార్ ప్రొసీడింగ్స్ ప్రిన్సిపల్ ఎం. విజయభారతి అధ్యక్షతన రాబోయే తరానికి భారతదేశంలో కొత్త ఆవిష్కరణలు ఏ సంస్కరణలను ఏ విధంగా అధిరోహించడం పై వివరించడం జరిగింది ఈ పరిశోధన పత్రాలను రేపు కూడా ఈ సెమినార్లో సమర్పించడం జరుగుతుందని మరి కొద్ది మంది అధ్యాపకులు రేపటికి కూడా ప్రసంగించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలు తెలియజేశారు .

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో వేగంగా దూసుకుపోతున్న ప్రజా గర్జన దినపత్రికలో మండల స్థాయి రిపోర్టర్లు, జిల్లా స్థాయి రిపోర్టర్లు కావలెను
9392295714

www.prajagarjanadailypaper.com
RNI REG NO : AP/2025/0331
ప్రజా గర్జన
తెలుగు దిన పత్రిక
PRAJAGARJANA DAILY PAPER
ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి 01 సంచిక 122 15-10-2025 బుధవారం వెల : 2:00

# డిగ్రీ కళాశాలలో జాతీయ సెమినార్ ఘనంగా

## దేశాన్ని పరివర్తన చేయడం - ఆవిష్కరణలు, సవాళ్లు, అవకాశాలు అంశంపై నిపుణుల మేధో మంతనాలు - విద్యార్థుల పరిశోధన పత్రాలు ఆకట్టుకున్నాయి

### కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. విజయ భారతి

అల్లూరి జిల్లా, చింతపల్లి ప్రజా గర్జన ప్రతినిధి అక్టోబర్ 14 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి ఆధ్వర్యంలో దేశాన్ని పరివర్తన చేయడం ఆవిష్కరణలు, సవాళ్లు, అవకాశాలు అనే అంశంపై రెండవ జాతీయ సెమినార్ మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. విజయ భారతి అధ్యక్షత వహించారు. సెమినార్‌లో నేటి పరిశోధనా ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లు, ఆవిష్కరణల ప్రాముఖ్యత, భారతదేశ అభివృద్ధి దిశలో సంస్కరణల అవసరం వంటి అంశాలపై పరిశోధకులు పత్రాలను సమర్పించారు. ప్రముఖ వక్తలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు కె. కనక కుమార్ చాంద్, కె.వీ.కె. చాంద్‌లు పాల్గొని పరిశోధకుల కృషిని అభినందించారు. భారత అభివృద్ధికి కావలసిన జ్ఞానవనరులు, ఆవిష్కరణాత్మక దృక్పథం పై వారు ప్రత్యేకంగా చర్చించారు. సెమినార్‌లో భాగంగా విద్యార్థులు పోస్టర్ ప్రిజెంటేషన్ నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు కోఆర్డినేటర్ పి. ఎం. ఉష, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస పాత్రుడు, అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ కళాశాలల ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేశారు. సెమినార్ ముగింపులో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. విజయ భారతి ప్రతిభావంతులైన పరిశోధకులను అభినందించి, ఈ



కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పరిశోధనా దిశలో కొత్త అవగాహన పెరిగిందని పేర్కొన్నారు.



RTI EXPRESS
16 Oct 2025 - {Wanted Reporters:7668886666}

# చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిపిఆర్ అవగాహన కార్యక్రమం : అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే విధానం.



అల్లూరి జిల్లా చింతపల్లి, ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ అక్టోబర్ 15:- అత్యవసర పరిస్థితుల్లో మానవ జీవితాలను కాపాడేందుకు కీలకమైన సిపిఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక ఆసుపత్రి డాక్టర్ సాహితి (ఎండీ అనస్థీషియా) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సిపిఆర్ ఎలా చేయాలో వివరంగా తెలియజేయబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ భారతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం, అధ్యాపకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతమైంది.కార్యక్రమం ప్రారంభంలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ భారతి మాట్లాడుతూ, 'సిపిఆర్ అనేది అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే ముఖ్యమైన సాధనం. మన సమాజంలో అనేకమంది గుండెపోటు లేదా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సరైన సమయంలో సిపిఆర్ చేయడం ద్వారా జీవితాలను రక్షించవచ్చు. విద్యార్థులు ఈ అవగాహనను పెంచుకొని, చుట్టుపక్కల వారికి సహాయం చేయాలి'' అని సూచించారు. ఆమె మాటలు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపాయి.డాక్టర్ సాహితి, అనస్థీషియా నిపుణురాలిగా, విద్యార్థులకు సిపిఆర్ ప్రక్రియను ఆచరణాత్మకంగా వివరించారు. "సిపిఆర్ అనేది గుండె మరియు శ్వాసకోశ వ్యవస్థలను పునరుద్ధరించే పద్ధతి.



ఎవరైనా అకస్మాత్తుగా పడిపోయినప్పుడు లేదా శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు, ముందుగా సురక్షితమైన ప్రదేశంలో ఉంచి, సహాయం కోసం 108 లేదా 112కు కాల్ చేయాలి. అప్పుడు సిపిఆర్ ప్రారంభించాలి" అని ఆమె వివరించారు.సిపిఆర్ ప్రక్రియ ఎలా చేయాలి? (వివరణాత్మక దశలు)డాక్టర్ సాహితి కార్యక్రమంలో విద్యార్థులకు చాలా చక్కగా వివరించిన సిపిఆర్ దశలు ఇలా ఉన్నాయి:పరిస్థితి అంచనా వేయడం: బాధితుడు స్పందన లేకుండా ఉన్నాడా? శ్వాస తీసుకోవడం లేదా? ముందుగా భుజాలు పట్టుకొని కదిలించి, 'మీరు బాగున్నారా?' అని అడగండి. స్పందన లేకపోతే, సహాయం కోసం కాల్ చేయండి.ఛాతీ నొక్కడం (కంప్రెషన్స్): బాధితుడిని నేలపై పడుకోబెట్టి, ఛాతీ మధ్య భాగంలో (స్టెర్నమ్) రెండు చేతులను ఒకదానిపై ఒకటి ఉంచి, నిటారుగా నొక్కండి. ప్రతి నిమిషానికి 100-120 సార్లు, 5-6 సెంటీమీటర్ల లోతుకు నొక్కాలి. ఇది గుండెకు రక్త ప్రసరణను సహాయపడుతుంది.కృత్రిమ శ్వాస (రెస్క్యూ బ్రీత్స్): ప్రతి 30 కంప్రెషన్ల తర్వాత, బాధితుడి ముక్కును మూసి, నోటికి నోరు పెట్టి రెండు సార్లు గట్టిగా ఊదండి. ఛాతీ పైకి లేచినట్లు చూడండి. ఇది ఊపిరితిత్తులకు ఆక్సిజన్ అందిస్తుంది.పునరావృతం: ఈ ప్రక్రియను అంబులెన్స్ వచ్చేవరకు లేదా బాధితుడు స్పందించేవరకు కొనసాగించండి. ఒంటరిగా ఉంటే, ముందుగా సహాయం కోసం కాల్ చేసి, స్పీకర్ మోడ్‌లో ఉంచి సిపిఆర్ చేయండి.డాక్టర్ సాహితి మాట్లాడుతూ, "అకస్మాత్తుగా పడిపోయిన వ్యక్తికి మొదటి 4-6 నిమిషాలు కీలకం. సిపిఆర్ చేయడం ద్వారా మెదడుకు ఆక్సిజన్ అందకుండా పోకుండా చూడవచ్చు. ఇది 70% వరకు ప్రాణాలు కాపాడే అవకాశాన్ని పెంచుతుంది" అని తెలిపారు. ఆమె డమ్మీ మోడల్‌పై ప్రదర్శన చేసి, విద్యార్థులను ఆచరణాత్మకంగా శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఈ శిక్షణను అత్యంత ఉపయోగకరంగా అభివర్ణించారు. ఒక విద్యార్థిని శైలు మాట్లాడుతూ, "మా గ్రామాల్లో ఇలాంటి అవగాహన లేకపోవడం వల్ల అనేక ప్రాణాలు పోతున్నాయి. ఈ కార్యక్రమం మాకు కొత్త జ్ఞానాన్ని ఇచ్చింది'' అన్నారు. కళాశాల అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమాన్ని సమాజ సేవా భాగంగా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం ద్వారా చింతపల్లి ప్రాంతంలో సిపిఆర్ అవగాహన పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

ned by KOTLAPALLI FOUZIYA,, Printed at M/s FOUZIYAPUBLICATION, #3/135, Kummaradoddi, Penukonda 515110,
ANTAPUR.Dist. AP. Published at #3/135, 3/135, Kummaradoddi, Penukonda-515110.
R: KOTLAPALLI FOUZIYA Email: rtiex press@gmail.com.. Cell7668886666. RNI Regd No APTEL/2019/15838

www.prajagarjanadailypaper.com
RNI REG NO : AP/2025/0331
ప్రజాగర్జన
తెలుగు దిన పత్రిక
PRAJAGARJANA DAILY PAPER
ప్రజాగర్జన ఆంధ్రప్రదేశ్ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 125 శనివారం 18 : 10 : 2025 వెల : 2:00

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి!

## బ్యాంకింగ్ యాప్‌లు, లింక్‌లు, మోసపూరిత సందేశాలపై జాగ్రత్త చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు సూచనలు.





సూర్య
SURYA www.Surya.news

# మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

సూర్య. ప్రతినిధి. చింతపల్లి.




ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి స్థానిక పోలీసు స్టేషన్ హౌస్ పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై ,సైబర్ నేరాలపై, మహిళల అక్రమ రవాణా పై, గంజాయి సాగు,గంజాయి విక్రయం, గంజాయి సేవించడం చట్టరీత్యా నేరమని ఈ దుర్వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మినుముల శ్రీనివాస పాత్రుడు, డాక్టర్ వి రమణ ,డాక్టర్ డి కేజియా, మరియు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

# డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కి నేషనల్ స్పోర్ట్స్ లీడర్‌షిప్ అవార్డు




అవార్డుతో ప్రిన్సిపాల్ విజయభారతి

చింతపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి నేషనల్ స్పోర్ట్స్ లీడర్‌షిప్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లో ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టింగ్ ఇన్ జపాన్ నిర్వాహకులు 2025- నేషనల్ స్పోర్ట్స్ లీడర్‌షిప్ అవార్డును శుక్రవారం ఆమెకు అందజేశారు. స్థానిక కళాశాలలో విద్యార్థులను క్రీడల్లో రాణించేందుకు ప్రిన్సిపాల్ ప్రోత్సాహం అందించారు. కళాశాలరాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పతకాలు సాధించడంతో ప్రిన్సిపాల్‌ని ఈ అవార్డుకి నిర్వాహకులు ఎంపిక చేశారు.

Telugu Daily

తెలుగురాష్ట్రం

తెలుగు దినపత్రిక

Telugu Raastram Daily E-Paper 25 Oct 2025 - Page 6

## చిన్నారుల చిరునవ్వే సమాజ బలం-అఘాత్యాలపై

# విద్యార్థుల చైతన్యం!

- మహిళా భద్రత-విద్యార్థుల కలం నుంచి మార్పు సందేశం!
- చింతపల్లి పోలీసుల చైతన్య స్పూర్తి-మహిళా రక్షణకు విద్యార్థుల శబ్దం!
- అమాయకులపై అఘాత్యాలకు చెక్-విద్యార్థుల్లో అవగాహన రగిలించిన పోలీసులు!



చింతపల్లి ఎస్సై-2 వెంకటరమణ.

చింతపల్లి, అక్టోబర్ 24 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి): మహిళలు, చిన్నారులు సురక్షితంగా ఉండే సమాజమే నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుందని చింతపల్లి ఎస్సై%-%2 ఎం. వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఆయన చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల మధ్య మహిళలు, చిన్నారులపై అఘాత్యాల నివారణే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటరమణ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాత్యాలు సమాజంపై మచ్చలా మారుతున్నాయి. వాటిని అరికట్టడంలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలి. అవగాహనతోనే మార్పు సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమం చింతపల్లి సబ్‌డివిజన్ ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా సృజనాత్మక ఆలోచనల ఆధారంగా నిర్వహించబడిందని ఆయన తెలిపారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలోనే ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా, సీఐ ఎం. వినోద్ బాబు చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు కార్యక్రమాన్ని సమన్వయం చేయగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులకు మహిళా భద్రత, సైబర్ క్రైమ్ నివారణ, చైల్డ్ లైన్ (1098) వంటి సేవల గురించి అవగాహన కల్పించారు. కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల బోధన అధ్యాపకులు, బోధ నేతర అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# విశాలాంధ్ర

## డిగ్రీ ప్రవేశాలకు మూడో విడత కౌన్సిలింగ్

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతి



**విశాలాంధ్ర-చింతపల్లి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మూడో విడత ప్రవేశాలకు 28, 29 తేదీలలో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు చివరి అవకాశం కల్పిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ డిగ్రీ ప్రవేశాలకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఈనెల 28, 29 తేదీలలో ఆఖరి అవకాశం ఉన్నట్లు ఆమె తెలిపారు. కళాశాలలో బిఏ ఎకనామిక్స్, బిఏ హిస్టరీ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ బోటనీ, బీఎస్సీ జువాలజీ, బీఎస్సీ కెమిస్ట్రీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హులైన విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, ధ్రువపత్రాల అప్ లోడింగ్ నవంబర్ 1 వరకు చేసుకోవచ్చని, పత్రాల పరిశీలన, వెబ్ ఐచ్చికల నమోదు నవంబర్ 2 వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చుని, అలాగే వెబ్ ఆప్షన్ లో మార్పుకై మూడవ తారీఖున ఉంటుందని, నవంబర్ 4వ తారీఖున సీట్లు కేటాయింపు ఉంటుందని, నవంబర్ 7వ తారీకు లోపు సీట్లు పొందిన విద్యార్థినీ, విద్యార్థులు కళాశాలకు చేరాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.


**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో వేగంగా దూసుకుపోతున్న ప్రజా గర్జన దినపత్రికలో మండల స్థాయి రిపోర్టర్లు,జిల్లా స్థాయి రిపోర్టర్లు కావలెను

9392295714



www.prajagarjanadailypaper.com

RNI REG NO : AP/2025/0331

# ప్రజా గర్జన

తెలుగు దిన పత్రిక

PRAJAGARJANA DAILY PAPER

ప్రజాగర్జన | ఆంధ్రప్రదేశ్ : తెలంగాణ | సంపుటి : 01 | సంచిక : 132 | శనివారం | 25-10-2025 | వెల : 2:00


## లైంగిక దాడుల నివారణకు సామాజిక చైతన్యం అవసరం

- **చింతపల్లి విద్యార్థులకు పోక్సో చట్టంపై వివరించిన పోలీసులు**
- **ఎస్సై- 2 ఎం. వెంకటరమణ**

**అల్లూరి జిల్లా, చింతపల్లి ప్రజా గర్జన ప్రతినిధి అక్టోబర్ 24 :** శిశువులు, మహిళలపై లైంగిక దాడులను నిరోధిస్తూ భద్రతపై అవగాహన కల్పించడానికి చింతపల్లి డిగ్రీ మరియు జూనియర్ కాలేజ్‌లో శుక్రవారం సజాగ్రతా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు సిఐ ఎం. వినోద్ బాబు పర్యవేక్షణలో ఎస్సై ఎం. వెంకట రమణ ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎం. వెంకటరమణ మాట్లాడుతూ, మహిళలు, పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ చురుకుగా వ్యవ హరించాలని తెలిపారు. సురక్షిత వాతావరణంలో పిల్లలు పెరగడం, మహిళలు ధైర్యంగా ముందుకు సాగడం సమాజం మొత్తం బాధ్యత అని అభి



. ప్రాయపడ్డారు. పోక్సో చట్టం ద్వారా పిల్లల రక్షణలో వచ్చిన మంచి మా ర్పులను విద్యార్థులు, ఉపాధ్యాయులు అవగాహన చేసుకోవాలని సూచించారు. లైంగిక దాడుల నివారణకు అవసరమైన చట్టసంబంధ జ్ఞానం, తగిన చర్యలపై కౌన్సిలర్లు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడిందని తెలిపారు. బాధితులకు సకాలంలో సహాయం అందించేందుకు సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు కూడా జారీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సమాజంలో అమ్మాయిల భద్రత, మహిళల గౌరవం కాపాడడం అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.